


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 24-03-2024 సంపుటి: 06 సంచిక: 194 పేజీలు: 8 వెల: రూ 3-00

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

## భూటాన్ నుంచి స్వదేశానికి తిరుగుపయనం



భూటాన్ మార్చ్ 23 తన రెండు రోజుల పర్యటన ముగించుకున్నారు ప్రధాని మోదీ. భూటాన్ లోని పారో అంతర్జాతీయ విమానం నుంచి బయలుదేరి ఆదివారం భారత్ కు బయలుదేరారు ప్రధాని నరేంద్ర మోదీ.అక్కడ జరిగిన ద్వైపాక్షిక సంబంధాల గురించి ట్వీట్ చేశారు. ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఈ పర్యటన దోహదపడుతుందన్నారు. ఈ పర్యటనలో మోదీకి ఘన స్వాగతం లభించింది. అక్కడి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ తిరుగు ప్రయాణమైన సందర్భంగా ఒక ట్వీట్ చేశారు.'థాంక్యూ భూటాన్! ఇది చిరస్మరణీయమైన పర్యటన. ఈ అద్భుతమైన దేశ ప్రజల నుండి నేను పొందిన అభిమానాన్ని ఎప్పటికీ మరచిపోలేను. అక్కడ చేపట్టిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు తనకు అరుదైన గౌరవాన్ని ఇచ్చాయన్నారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల ద్వైపాక్షికతను మెరుగు పరుస్తాయని భూటాన్ నుండి బయలుదేరే ముందు ప్రధాని మోడీ అన్నారు.అలాగే తిరుగు పయనమైన సమయంలో తనకు రెడ్ కార్పేట్ వేసిమరీ సాగనంపిన తీరు మనసును హత్తుకుందన్నారు.అక్కడి ప్రదేశాలు, వాతావరణం తనకు సరికొత్త అనుభూతిని కలిగించిందన్నారు' .భూటాన్ రెండు రోజుల పర్యటన ముగించుకుని స్వదేశంలో అడుగు పెట్టిన ప్రధాని మోదీకి విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జై శంకర్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక విమానంలోఢిల్లీ విమానాశ్రయంలో దిగన వెంటనే భూటాన్ లోని అను భూతులను విదేశాంగ మంత్రితో చర్చించారు ప్రధాని మోదీ. గతం లో ఇలాగే భూటాన్ పర్యటన ముగిం చుకుని వచ్చిన సందర్భంగా అప్పటి విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ స్వాగతం పలికారు. ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# ట్రాన్స్ జెండర్లకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్..

## వెంటనే ఆ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు

విజయవాడ: జగన్ సర్కార్ ట్రాన్స్ జెండర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. సమాజంలో వారు గౌరవప్రదమైన జీవనం గడిపే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వీరికి కూడా వర్తింపజేస్తున్నట్లు వెల్లడించింది.కేంద్ర ప్రభుత్వం చొరవ మేరకు ఉపాధిహామీ పథకాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా అమలు చేయనుంది ఏపీ సర్కార్. దీంతో వారికి జాబ్ కార్డులు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ మేరకు మార్చి 15న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉపాధి హామి పనులు చేసేందుకు వచ్చే ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను ఒక్కో వ్యక్తిని ఒక్కో ఫ్యామిలీగా గుర్తించి జాబ్ కార్డులు ఇవ్వనున్నారు. అలాగే ఒకే పంచాయతీ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువమంది ట్రాన్స్ జెండర్లు? పనుల కోసం ముందుకొస్తే వారిని శ్రమశక్తి సంఘాలుగా గుర్తిస్తామని అధికారులు వెల్లడించారు.సమాజంలో తమపై వివక్ష కొనసాగుతోందని, పని దొరక్క ఇబ్బందులు పడుతున్నామని.. తమకు



ప్రభుత్వమే ఆసరాగా ఉండాలంటూ గతకొంతకాలంగా ట్రాన్స్‌జెండర్లు కేంద్ర ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. దీంతో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిక మంత్రిత్వశాఖ.. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉపాధిహామీ పథకాన్ని వర్తింప చేయాలని సూచించింది. దీంతో ఏపీ సర్కార్ కూడా సానుకూలంగా స్పందించి.. ట్రాన్స్‌జెండర్లకు జాబ్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వం పంపిన సర్క్యులర్ వివరాలు ఇలా ఉన్నాయి.


ట్రాన్స్‌జెండర్‌ను కుటుంబంగా పరిగణించి జాబ్ కార్డు అందజేయాలి.దరఖాస్తు ఫామ్‌లో కూడా పురుషులు, స్త్రీలతో పాటు ట్రాన్స్‌జెండర్ కాలమ్ ఉంచాలి.ఒక పంచాయతీ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువమంది ట్రాన్స్‌జెండర్లు ఉంటే వారిని శ్రమశక్తి సంఘంగా గుర్తించాలి.పని చేసే ప్రదేశాల్లో వారిని తక్కువ చేసి మాట్లాడడం, వెకిలి చేష్టలు చేయడాన్ని నేరంగా పరిగణించాలి.ఇక ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి మండల, జిల్లా స్థాయిలో నోడల్ ఆఫీసర్లను నియమించాలని.. వారి ద్వారా పని ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఎదురయ్యే సమస్యలకు చరమగీతం పాడాలని ప్రభుత్వం సర్క్యులర్‌లో పేర్కొంది.

# ఉమ్మడి చిత్తూరు జిల్లా: ఏప్రిల్ 2, 3 తేదీల్లో బస్సు యాత్ర

తిరుపతి: ఈ నెల 27న మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వచ్చే నెల 2, 3, తేదీల్లో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు.మూడో తేదీ సాయంత్రం తిరుపతి పార్లమెంట్ పరిధిలో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, తిరుపతి పార్లమెంట్ పరిధిలో శ్రీకాళహస్తి, నాయుడుపేటలో బహిరంగ సభలు ఉంటాయని తెలిపారు.గతంలో సిద్ధం సభలు విజయవంతంగా జరిగాయన్నారు. ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, నంద్యాలలో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. మార్చి 30 గుత్తిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఏప్రిల్ 1న కదిరిలో ఇఫ్తార్ విందు, ఏప్రిల్ 2న పీలేరులో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. 3, 4 తేదీల్లో చిత్తూరు, తిరుపతి జిల్లాలో 'మేము సిద్ధం' సభలు నిర్వహిస్తామన్నారు. సభలు విజయవంతం చేసేందుకు అన్ని నియోజక వర్గాలు నాయకులు, కార్యకర్తలు సిద్ధం గా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

# కవిత కస్టడీ పొడిగింపు?

## స్పెషల్ కోర్టు కీలక ఆదేశాలు..



న్యూఢిల్లీ మార్చి 23 : ఢిల్లీ లిక్కర్ పాలసీ, మనీలాండరింగ్ కేసులో కవిత ఈడీ కస్టడీపై కీలక ఆదేశాలను వెల్లడించింది ఢిల్లీ స్పెషల్ కోర్టు. మరోమూడురోజులు కస్టడీ పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. ఈడీ అధికారులు మరో మూడు రోజులు విచారణ జరపాలనిరౌస్ అవెన్యూస్పెషల్ కోర్టు తీర్పు వెలువరిం చింది. మార్చి 15న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసింది ఈడీ. కోర్టు వారం రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. కస్టడీ నేటితో ముగియనున్న నేపథ్యంలో ఇవాళ మరోసారి కవితను రౌస్ అవెన్యూ స్పెషల్ కోర్టు జడ్జ్ కావేరి బవేజ ఎదుట హాజరు హాజరుపరిచారు ఈడీ అధికారులు. కవిత తరపున విక్రమ్ చౌదరి, రమేష్ గుప్తా వాదనలు వినిపించారు. ఈడీ తరపున న్యాయవాది జోహెబ్ హోస్సేన్ ప్రతివాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌తో కలిపి కవితను ప్రశ్నించాలని ఈడీ యోచిస్తోంది. ఇందులో భాగంగా మరో 5 రోజుల కస్టడీ కోరింది ఈడీ. అలాగే కుటుంబ సభ్యుల వివరాలు కవిత చెప్పడం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. కవిత ఫోన్‌లోడేటానువిశ్లేషించామని న్యాయ మూర్తికి తెలిపారు దర్యాప్తు అధికారులు. అయితే మొబైల్ డేటాలో కొంత భాగాన్నిడిలీట్ చేసినట్లుగుర్తించామన్నారు.కవిత మేనల్లుడి వ్యాపార వివరాలు కోరితే.. తనకు తెలియదని కవిత సమాధానమి చ్చినట్లు ఈడీ కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. కవిత మేనల్లుడు సమీర్ మహేంద్రుతో కలిపి ప్రశ్నించాల్సి ఉందని అందుకే కస్టడీ గడువు పొడిగించాలని న్యాయస్థానాన్ని కోరారు ఈడీ తరఫు న్యాయవాదులు. పైగా కవిత మేనల్లుడు విచారణకు రావాలని ఆదేశిస్తే హాజరుకాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం హైదరాబాద్‌లో సోదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇదిలా ఉంటే కోర్టు ప్రాంగణంలో ఈడీపై కవిత విమర్శలు గుప్పించారు. ఏడాది కిందట అడిగిన విషయాలనే మళ్లీ అడుగుతున్నారని వెల్లడించారు. ఇందులో కొత్త విషయమేదీ లేదని తెలిపారు. ఇది రాజకీయ ప్రేరేపిత కేసు, అక్రమంగా అరెస్ట్ చేశారని ఈడీ తీరును విమర్శించారు. అరెస్ట్‌పై న్యాయపోరాటం చేస్తానన్నారు కవిత.

# రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు

**ఐదేళ్లలో గంజాయివనంగా మారిన ఏపి**
**జగన్ పాలనలో సర్వనాశనం అయ్యింది**
**రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు**
**ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి**
**టిడిపి వర్క్ షాపులో శ్రేణులకు చంద్రబాబు పిలుపు**





విజయవాడ,మార్చి23 : విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని సీట్లు రానివారు కష్టపడలేదని కాదు.

# సంపాదకీయం

ఆదివారం 24-03-2024

## రాజకీయ వైరస్ కు ముగింపు ఎప్పుడు

తెలంగాణలో రాజకీయ పరిస్థితి చూసిన వారికి.. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ లో పదేళ్లు అధికార పార్టీ నేతలుగా ఉన్న వారు రేపటి నుంచి.. కాంగ్రెస్ పార్టీ అంటే మళ్లీ అధికార పార్టీ నేతలుగా చెలామణి అవబోతున్నారు. వారికి పార్టీ ముఖ్యం కాదు. అధికార పార్టీ అనే ట్యాగ్ ముఖ్యం. అయితే వారు గెలిచింది ప్రస్తుతం చేరుతున్న పార్టీకి వ్యతిరేకంగా. మరి ప్రజల సంగతేంటి ? వారి తీర్పును వీరు ధిక్కరిస్తున్నట్లేగా ? మోసం చేస్తున్నట్లే కదా అన్న ప్రశ్నలకు తావు లేదు. ఎందుకంటే అంతకు ముందు కేసీఆర్ అలాగే చేశారంటున్నారు. ఎవరిపైనా అనర్హతా వేటు పడలేదు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ధిక్కరించగానే ఆరుగురిపై అనర్హతా వేటు వేశారు. కానీ అదే కాంగ్రెస్ లో చేరితే తెలంగాణలో వేటు పడటం లేదు. అంటే.. ఇక్కడే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పూర్తిగా ఫెయిలయిందని అర్థం అనుకోవచ్చు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం.. ప్రభుత్వాలను మార్చడం. ప్రజాభిప్రాయానికి విలువ లేదు. ప్రజాస్వామ్యానికి అర్థం లేదు. చేతిలో ఉన్న వ్యవస్థల్ని ఉపయోగించుకోవడం.. అడ్డ దిడ్డంగా ప్రభుత్వాల్ని మార్చేయడం...రాజకీయ పార్టీల్ని నిర్వీర్యం చేయడానికి ఫిరాయింపులు ప్రోత్సహించడం కామన్ గా మారింది. ఫిరాయింపుల చట్టంలోని లొసుగుల్ని వాడుకుంటూ.. అధికారంలో ఉన్న పార్టీలు పొలిటికల్ సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నాయి. అధికారంచూపించి భయపెట్టడం లేదా ప్రలోభ పెట్టడం ద్వారా ఎమ్మెల్యేల్ని ఆకర్షిస్తున్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ప్రభుత్వాలను ఎన్నుకునే విధానం ప్రజాస్వామ్యం. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. ప్రజలు ఎమ్మెల్యేలు, ఎంపీల్ని ఎన్నుకుంటే.. వారు పాలకుల్ని ఎన్నుకుంటారు. ఈ ప్రజాస్వామ్య లోపాలు.. ఇబ్బందుల గురించి చర్చించాలంటే.. చాలా పెద్ద టాపిక్ అవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసలు లోపం.. రాజకీయ పార్టీల దగ్గరే కనిపిస్తోందని చెప్పుకోవచ్చు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చిందని తెలిసినా.. అనుకూలంగా మార్చుకోవడంలో రాజకీయ పార్టీలు రాటుదేలిపోతున్నాయి. దీనికి వారికి ఒకే ఒక్క ఆయుధం..అవసరం అవుతోంది. అదే అధికారం..ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ చాలా సందర్భాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో ఏర్పడ్డాయి. చాలా రాష్ట్రాల్లో విపక్ష పార్టీల నేతలు , ఎమ్మెల్యేలు అధికార పార్టీల్లో చేరిపోయారు. ఎవరూ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బీజేపీ ఉల్లంఘించడం లేదు. ఆ చట్టానికి చిక్కకుండా..రాజకయం చేస్తున్నారు. మూడింట రెండు వంతుల మందిని విలీన చేసుకోవడం ఓ విధానం అయితే.. ప ప్రభుత్వాన్ని కూలదోయడానికి కావాల్సినంత మంది ఎమ్మెల్యేల్ని ఆకర్షించి... రాజీనామాలు చేయించడం మరో మార్గం. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయి.. బలాన్ని నిరూపించుకోలేక వైదొలగాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. ఇందులో ఎక్కడా రాజ్యాంగ వ్యతిరేకం లేదు. కానీ నైతికతేనా అన్న ప్రశ్న వస్తోంది. రాజకీయాల్లో నైతికత అనే ప్రశ్నకు ఇప్పుడు తావు లేదు. అధికార పార్టీ సభ్యులుగా ఉన్నప్పటికీ తమకు అంతకు మించిన పదవి వస్తుందన్న ఆశతోనే రాజకీయ నేతలు దూకుళ్లకు సిద్ధమవుతున్నారు. అలాగే విపక్షంలో ఉండలేక చాలా మంది దూకేస్తున్నారు. ఇలాంటి నేతలు ఉన్నప్పుడు .. వారిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో.. అన్ని పార్టీలు అదే వ్యూహాన్ని అమలు చేస్తాయి. కాకపోతే.. అధికారంలో ఉన్న వారికి మాత్రమే ఈ అడ్వాంటేజ్ ఉంటుంది. చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అలాంటివి చాలా చేసింది. అందుకే ఇప్పుడు బీజేపీ చేసినా గతంలో కాంగ్రెస్ కూడా చేసింది కదా అన్న అభిప్రాయమే వినిపించింది. బీఆర్ఎస్.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నప్పుడు అదే చెప్పింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే చెబుతోంది. మీరు చేశారు కదా అని బీఆర్ఎస్ నేతల్ని ప్రశఅనిస్తోంది. కానీ అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి చేస్తున్న నష్టాన్ని మాత్రం గ్రహించలేకపోతున్నాయి. కుల, మత , ప్రాంతాల ఆధారంగా పుట్టిన పార్టీల్లో.. ఎదుగుతున్న నేతలు.. ఆయా పార్టీల్లో .. తమకు ప్రాధాన్యత ఉన్నంత వరకే ఉంటున్నారు. అధికారం అనుభవించినంత కాలం.. తాము ఉంటున్న పార్టీ భావజాలమే.. తమ నరనరాన ఉందని మీడియా ఎదుట నిరూపిస్తూ ఉంటారు. కానీ అధికారం పోయిన మరుక్షణం .. వారి భావజాలం... అధికార పార్టీకి అనుకూలంగా మారిపోతుంది. నయా రాజకీయ నేతల వ్యూహాలు భారత ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెబుతున్నాయి. మెజార్టీపై నిలబడే అతి పెద్ద డెమెక్రసీలో .. మెజార్టీ అనే దగ్గరకు చేరుకోవడానికి ఎన్నెన్నో మార్గాలు కనిపెడుతున్నారు.

## నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా : పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ 2 లక్షల 2 వేల ఉద్యోగాలు ఇచ్చారని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఇన్ని ఉద్యోగాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదు. ఒక వేళ ఇచ్చినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కౌశిక్ రెడ్డి తేల్చిచెప్పారు. హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసి నోటిఫికేషన్లకు సంబంధించిన 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి.. తామే వాటిని భర్తీ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. ఎవరికో పిల్లలు పుడితే నాకు పుట్టిర్రు అని ముద్దాడినట్టు



కాంగ్రెసోళ్ల కథ ఉంది. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు..? పరీక్షలు ఎప్పుడు నిర్వహించారు..? ఫలితాలు ఎప్పుడు ఇచ్చారు..? అని ప్రశ్నించారు. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని.. ఇది వాస్తవమని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోంది. లక్ష మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలవబోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన స్పందన వస్తోంది. రైతులు కేసీఆర్‌కు ఓటేస్తామంటున్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క ఎకరం ఎండిందా..? రైతుబంధు రాకుండా ఉందా..? కరెంట్ రాకుండా ఉందా..? కేసీఆర్ దిగిపోగానే నీళ్లు, రైతుబంధు, కరెంట్ బంద్ అవుతాయా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కోసం రైతులు ఏకమవుతున్నారు. బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌కు రైతులు, యువత ఓటు వేయబోతున్నారు. ఏ రాష్ట్రంలోనైనా చూపిస్తే.. యువత, రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారు. పెన్షన్ దారులు కూడా కేసీఆర్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు అని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.


## డ్రగ్స్‌పై పోలీసులు ఉక్కుపాదం

హైదరాబాద్, మార్చి 23 హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. సరఫరా చేస్తున్న వారితోపాటు వినియోగిస్తున్న వారిని కూడా పట్టుకుంటున్నారు. అదై టైంలో బార్‌లు, హుక్కాసెంటర్‌లు, పబ్‌లపై నిఘా పెట్టి తేడా వస్తే తాటతీస్తున్నారు. డ్రగ్స్‌ను కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్న గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్‌పై ఎూ పోలీసుల దాడి చేసారు. మాదాపూర్ పోలీసుల బృందం గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్‌లో సోదాలు చేశారు. అక్కడ అంతా రూల్స్‌కు వ్యతిరేకంగా ఉందని యజమాని అబ్దుల్ ఫరీద్‌తో పాటు మరో ఆరుగురిపై కేస్ నమోదు చేశారు. ప్రస్తుతం యజమాని అబ్దుల్ ఫరీద్ పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలిస్తున్నారు. మరోవైపు డ్రగ్స్ వాడటమే కాకుండా సరఫరా చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ఎూ బాలానగర్ బృందం మాదాపూర్ ఖూ పరిధిలోని ఖానమెట్ హాస్టల్‌లో ఉంటున్న ఫణికిరణ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఓ హాస్పిటల్‌లో నెట్వర్క్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అతని వద్ద నుంచి 1.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఫణికుమార్‌ను పోలీసులు విచారించగా అతను ఏపీలోని రావుపాలెం వాసిగా గుర్తించారు. ఆరు నెలల క్రితం హైదరాబాద్ వచ్చి మాదాపూర్ పీఎస్ పరిధిలోని ఖానామెట్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో కూడా ఇతనిపై కేసులు ఉన్నట్టు తేలింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదై అరెస్టు కూడా అయ్యాడు. అరెస్టు జైలుకు వెళ్లి వచ్చినా ఫణి తన బుద్ధి మార్చుకోలేదు. ఈసారి మరింత పక్కాగా వ్యాపారం చేయడం మొదలు పెట్టాడు. వైజాగ్ నుంచి గంజాయి తీసుకొచ్చి వ్యాపారం చేస్తున్నాడు. తీసుకొచ్చిన గంజాయిని చిన్న ప్యాకెట్లుగా మార్చి అవసరమైన వ్యక్తులకు అమ్మడం మొదలు పెట్టాడు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు మాదక ద్రవ్యాల సరఫరానువ్యాపారంగా మార్చుకుంటున్నారని పోలీసులు చెప్పారు. శుక్రవారం జీడిమెట్లలో వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు సంచలన విషయాలు వెలుగులోకి తీసుకొచ్చారు. అక్రమ సంపాదనకు అలవాటు అల్ఫజోలంను తయారు చేసి అమ్ముతూ కిరణ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని ఆస్తులను ఇప్పుడు జప్తు చేశారు. 2021 నుంచి ఈ దందా సాగిస్తున్నాడు. ఇండస్ట్రియల్ ఏరియాల్లో కెమికల్ కంపెనీ పేరిట నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నాడు. 2023 డిసెంబర్ 27న పోలీసులకు చిక్కాడు. కేసును పూర్తిగా దర్యాప్తు చేసిన అధికారులు అతనిపై, అతని భార్య పేరు మీద ఉన్న 68లక్షల 50వేల విలువ గల ఆస్తులు జప్తు చేశారు. వారికి సంబందించిన బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఎవరైనా అక్రమంగా సంపాదించి ఆస్తులుగానీ, వేరే ఏదైనా ప్రాపర్టీ కోసం వెచ్చించినా చట్ట ప్రకారం ఆస్తులన్నీ ప్రభుత్వపరం చేస్తామని తెలిపారు పోలీసులు.చిత్తూరు జిల్లా పలమనేరులో కూడా భారీగా గంజాయి చిక్కింది. బైరెడ్డిపల్లి మండలం కైగల్ గ్రామ వద్ద ఆటోలో తరలిస్తున్న 10 కేజీల గంజాయి పోలీసులు సీజ్ చేశారు. ఆటోతో పాటు ఏడుగురిని అరెస్ట్ చేసి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. పలమనేరు నుంచి అక్రమ రవాణా చేస్తూ బైరెడ్డిపల్లి వీకోట గ్రామాలలో ఈ ముఠా అమ్ముతోంది. తుని నుంచి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ చిక్కిందీ ముఠా.

## మహిళలకు అరచేతిలో ఆయుధం.. టీ సేఫ్ యాప్..

మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ భద్రత విభాగం కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ట్రావెల్ సేఫ్' పేరుతో తీసుకొచ్చిన యాప్ సహాయంతో ఆపద సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా ఈ యాప్ ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.మహిళలు ఒంటరింగ ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా ఆకతాయిల నుంచి ఇబ్బందులు ఎదురైతే ఈ యాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చు.యాప్ ద్వారా తమ సమస్యను తెలియజేస్తే చాలు వెంటనే వ్యక్తి లొకేషన్ ఆధారంగా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు మెసేజ్ వెళ్తుంది. దీంతో అలర్ట్ అయ్యే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారు. మెసేజ్ వచ్చిన కేవలం 5 నిమిషాల్లోనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. ఒకవేళ లోకేషన్‌లో ఏమాత్రం మార్పు వచ్చినా వెంటనే డికెట్ట్ చేసే టెక్నాలజీని ఈ యాప్‌లో తీసుకొచ్చారు. ఈ యాప్‌ను యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.టీసేఫ్ యాప్‌ను డౌనల్‌లోడ్ చేసుకున్న తర్వాత ఫోన్ నెంబర్‌తో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఇతర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. అనంతరం యాప్‌లో మీ పుట్టిన తేదీ, ఈమెయిల్ ఐడీ వివరాలను అందించాల్సి ఉ ఒంటుంది. ఇక మీరు ప్రయాణిస్తున్న వివరాలను యాప్‌లో ఎంటర్ చేస్తే చాలు ఆ వివరాలన్నీ పోలీసుల నిఘాలోకి వెళ్లిపోతాయి.ఇక ఈ యాప్‌ను ఉపయోగిస్తున్న యూజర్లు.. రాష్ట్ర సరిహద్దు దాటినా, ఎక్కువ సమయం ఒకేచోట ఆగినా, ప్రయాణ మార్గం మారినా వెంటనే క్రంటోల్ రూమ్‌కు కాల్ వెళ్తుంది. ఒకవేళ మీరు కాల్‌కు స్పందించకపోతే నిమిషాల వ్యవధిలోనే పోలీసులు మీరున్న ప్రదేశానికి వస్తారు. ఇందుకోసం గాను ఎమర్జెన్సీ రెస్పాన్స్ వెహికిల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 791 పాట్రోల్ కార్లు, 1085 టూ వీలర్ బైక్‌లను ఉపయోగిసత్ఉన్నారు.







## ఆ పోలీసు అధికారి నాతో దురుసుగా ప్రవర్తించాడు.. కేజ్రీవాల్ ఆరోపణ



ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఢిల్లీ సీఎం, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో కోర్టు ఆవరణలో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పట్ల దురుసుగా ప్రవర్తించింది కూడా ఈ పోలీసు అధికారే అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనను తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి తొలగించాలని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ను కోరారు.ఈ మేరకు కోర్టులో దరఖాస్తు దాఖలు చేశారు. లిక్కర్ పాలసీ కేసులో రిమాండ్ దరఖాస్తుపై విచారణ నిమిత్తం ఈడీ అధికారులు కోర్టుకు తీసుకువస్తున్న సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏకే సింగ్ (ఆఐ ాతినిణష్ర) తనతో దురుసుగా ప్రవర్తించారని దరఖాస్తులో పేర్కొన్నారు. అయితే ఈడీ సిబ్బంది మాత్రం తనతో మర్యాదగానే వ్యవహరించారని వెల్లడించారు.కాగా, గతేడాది ఇదే కోర్టు ఆవరణలో విలేకరులు సిసోడియాను ప్రశ్నిస్తున్న సమయంలో ఏకే సింగ్ తన మెడ పట్టుకుని బలవంతంగా నెట్టారు. దీనిపై సిసోడియా ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఏకే సింగ్ చర్యను ఢిల్లీ పోలీసులు సమర్థించారు. పైగా నిందితులు మీడియాతో మాట్లాడటం తప్పు అని సిసోడియా చర్యనే ఢిల్లీ పోలీసులు తప్పుపట్టారు. అయితే ఈ విషయంపై అప్పట్లో స్పందించిన కేజ్రీవాల్ 'మనీష్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?' అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే. ఆ పోలీసు అధికారే ఇప్పుడు తనపట్ల కూడా దురుసుగా ప్రవర్తించాడంటూ కేజ్రీ ఆరోపించారు.

## పంజాబ్‌లో కల్తీమద్యం కలకలం.. 21కి పెరిగిన మృతులు



పంజాబ్ రాష్ట్రంలోని సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం వ్యవహారం మరోసారి కలకలం రేపుతోంది. కల్తీ మద్యం సేవించి పదుల సంఖ్యలో ఆసుపత్రిలో చేరుతున్నారు. వారిలో ఇప్పటి వరకూ 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.సంగ్రూర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇథనాల్ కలిపిన నకిలీ మద్యం సేవించి కనీసం 40 మంది ఆసుపత్రిలో చేరారు. అందులో మార్చి 20 బుధవారం నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఆ మరుసటి రోజు అంటే గురువారం నాడు పాటియాలాలోని రాజింద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మరణించారు. శుక్రవారం మరో 8 మంది, శనివారం ఐదుగురు చనిపోయారు. దీంతో కల్తీ మద్యం కారణంగా మరణించిన వారి సంఖ్య 21కి పెరిగినట్లు సంగ్రూర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు.కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే కల్తీ మద్యం కారణంగా 20 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకూ ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.కాగా, గతంలో కూడా రాష్ట్రంలో కల్తీ మద్యం సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు. అదేవిధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

## బుచ్చమ్మ తోట లో కాటన్ సెర్చ్( తనిఖీ లు)

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 23- మహానంది మండలంలోని గాజులపల్లె మజరా గ్రామమైన బుచ్చమ్మ తోట లో శనివారం సాయంత్రం ఆకస్మికంగా కాటన్ సెర్చ్ (తనిఖీలు) ను పోలీసులు నిర్వహించారు. పోలీస్ బందోబస్తు మధ్య గ్రామంలోని అనుమానిత ఇళ్లలో కాటన్ సెర్చ్ నిర్వహించడంతో భయభ్రాంతులకు గురైనట్లు తెలుస్తుంది. ఇల్లు, , అనుమానిత ప్రదేశాల్లో పోలీసులు తనిఖీ చేయడం సంచలనంగా మారింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో భాగంగానే సారావిక్రయాలకు సంబంధించి ఒకరిద్దరిని అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది నంద్యాల ,బండి ఆత్మకూరు ,మహానంది పోలీసులతో పాటు కేంద్ర బలగాలైన బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం విశేషం . ఈ తనిఖీల్లో మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తో పాటు ఏ ఎస్ ఐ రామకృష్ణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు



## పిఠాపురంలో అస్త్రాలు, శస్త్రాలు... సిద్ధం

కాకినాడ, మార్చి 23 పవన్ కళ్యాణ్ ఈసారి పిఠాపురంలో గెలిచి ఎన్నికల్లో బోణీ కొడతారా లేదా అన్న చర్చ ఏపీ మొత్తంలో కాకరేపుతోంది. ఆయన్ను ఎలాగైనా ఓడించాల్సిందే అని కంకణం కట్టుకుంది వైసీపీ. లక్ష మెజారిటీ అంటూ నువ్వు రెచ్చగొడితే మేం చూస్తూ ఊరుకుంటామా.. అనేది రివర్స్ ఛాలెంజ్. పవన్‌కి షాకివ్వడానికి వైసీపీ వేసిన తాజా పాచిక.. సిట్టింగ్ ఎమ్మెల్యే దొరబాబు. మీరు లక్ష నోట్లు పంచినా నాకు లక్ష ఓట్ల మెజారిటీ ఖాయం.. అని రూలింగ్ పార్టీని డైరెక్ట్‌గా సవాల్ చేశారు పవన్ కల్యాణ్. దీంతో పిఠాపురం అసెంబ్లీ సీటు ఇంకాఇంకా హీటెక్కింది. తన ఫాలోయింగ్‌ను, తన ఫ్యాన్స్‌ని, తన ఫ్యామిలీని కూడా రంగంలోకి దింపి.. పిఠాపురం తనకు ఎంత ప్రతిష్టాత్మకమో చేతల్లోచూపిస్తున్నారు పవన్‌కల్యాణ్. కూటమిలో మిగతా పార్టీల క్యాడర్‌ని కూడా తన వైపు తిప్పుకున్నారు. పీకే సెట్టింగ్ ఇలా ఉంటే.. జగన్ ఫిట్టింగ్ మరోరేంజ్‌లో ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే అన్‌ది వే అంటోంది వైసీపీ.టికెట్ దక్కలేదని డీలా పడ్డ పిఠాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబును సైతం లైన్లోకి తీసుకుంది వైసీపీ అధిష్టానం. సీఎంవో పిలుపుతో తాడేపల్లి వెళ్లిన దొరబాబు జగన్‌ని కలిశారు. పిఠాపురంలో గెలుపు మనకు చాలా ముఖ్యం, వంగాగీతని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందే అని సిట్టింగ్ ఎమ్మెల్యేకి టార్గెట్ పెట్టారు జగన్. మళ్లీ అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని జగన్ హామీ ఇవ్వడంతో సీరియన్‌గా వర్క్‌మోడ్‌లోకి వచ్చేశారు సిట్టింగ్ ఎమ్మెల్యే. పిఠాపురం ప్రస్తుత అభ్యర్థి వంగా గీతకు పూర్తి కోఆపరేషన్ ఇస్తూ.. తన అనుచర వర్గాన్ని ప్రచారంలో దింపారు పెండెం దొరబాబు. నాటోన్లీ కాపు సామాజికవర్గం.. అందరూ నావాళ్లే అంటూ సామాజిక సమీకరణాల్ని బ్యాలెన్స్ చేస్తూ పిఠాపురం మొత్తాన్ని రౌండప్ చేస్తున్నారు వంగా గీత. పిఠాపురంపై పవన్ పెట్టుకున్న కాన్ఫిడెన్స్ లెవల్స్‌ని చూసి.. ఆయన బద్ధ వ్యతిరేకులంతా ఒక్కటౌతున్నారు. పవన్ పేరు వింటేనే మండిపడే కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి సైతం సీన్లోకొచ్చేశారు. ఆరునూరైనా పిఠాపురం మళ్లీ వైసీపీదే అనేది వీళ్లందరికున్న విశ్వాసం. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక.. రెండుచోట్లా ఓడించిన వైసీపీ.. ఈసారి కూడా పవన్‌కి పరాజయాన్ని రుచిచూపాలన్న పట్టుదలతో ఉంది. ఫస్ట్‌టైమ్ విక్టరీ కోసం సెట్టింగేసుకున్న పవన్, సిట్టింగ్ సీటు వదులుకోకూడదని వైసీపీ.. ఇలా పిఠాపురం చుట్టూ రాజకీయం రసవత్తరంగా మారింది.

### ఇంకా 9 స్థానాలు పెండింగ్..

గుంటూరు, మార్చి 23 ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. తాజాగా తెలుగుదేశం పార్టీ 11 అసెంబ్లీ, 13 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల పేర్లతో థర్డ్ లిస్ట్ విడుదల చేసింది. దీంతో ఇప్పటి వరకు మొత్తం 139 అసెంబ్లీ, 13 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించినట్లైంది. మరో 4 పార్లమెంట్, 5 అసెంబ్లీ స్థానాల కు అభ్యర్థుల్ని టీడీపీ ప్రకటించాల్సి ఉంది. అంటే ఇంకా మొత్తం 9 స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. కడప, అనంతపురం, ఒంగోలు, విజయనగరం లేదా రాజంపేట పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల్ని టీడీపీ ప్రకటించే అవకాశముంది. తాజా జాబితాలో చోటు దక్కని ఆశావహులు నాలుగో లిస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వర రావు, గంటా శ్రీనివాసరావు, కళా వెంకట్రావుకు మరోసారి ఎదురుచూపులు తప్పడం లేదు. నాలుగు జాబితాలో తమకు కేటాయిస్తారని వీరంతా ఆశాభావంతో ఉన్నారు.

# బీజేపీ జాబితా కోసం మీనమేషాలు...

విజయవాడ, మార్చి 23 ఎన్డీఏ కూటమి తరపున ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా అభ్యర్థుల ఎంపికపైస్పష్టత రావాల్సి ఉంది. మూడు పార్టీలు కలిసి 20 అసెంబ్లీ, 10 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయలేకపోయారు. అభ్యర్థులను ఖరారు చేయాల్సిన అసెంబ్లీ స్థానాలు:పాలకొండ, ఎచ్చెర్ల, చీపురుపల్లి, భీమిలి, పాడేరు, పోలవరం, అవనిగడ్డ, విజయవాడ పశ్చిమ, కైకలూరు, దర్శి, ఆలూరు, ఆదోని, గుంతకల్లు, అనంత అర్బన్, ధర్మవరం, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేలు, రైల్వే కోడూరు.గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో మొత్తంగా సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో ప్రకటించిన పి.గన్నవరం స్థానం పై సందిగ్దత నెలకొంది. ఈ స్థానాన్ని బీజేపీకి ఇస్తారని అంటున్నారు. తిరుపతి అభ్యర్థి మార్పుపై జనసేనలో తర్జన భర్జన జరుగుతోంది. కొన్ని స్థానాలకు మార్పులు చేసుకోవాలని బీజేపీ, జనసే నిర్ణయించుకున్నాయి. తిరుపతి, రాజంపేట, రైల్వే కోడూరు, ధర్మవరం, అనంత అర్బన్, విజయవాడ పశ్చిమ స్థానాల విషయంలో మార్పు చేర్పులు ఉండే అవకాశం ఉంది. చీపురుపల్లి, భీమిలి, దర్శి, గుంతకల్లు, ఆలూరు స్థానాలను మాత్రమేటీడీపీ పెండింగ్ లో పెట్టింది. ఎచ్చెర్ల, పాడేరు, పి.గన్నవరం, విజయవాడ వెస్ట్, కైకలూరు, ఆదోని, అనంత అర్బన్, ధర్మవరం, బద్వేలు, రైల్వే కోడూరు, రాజంపేట స్థానాల్లో బీజేపీ జనసే అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఏపీ పొత్తులో భాగంగా ఆరు లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీకి సిద్ధమైంది బీజేపీ. అరకు, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, నరసాపురం, తిరుపతి లోక్‌సభ సీట్లలో ఆ పార్టీ యుద్ధానికి సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. అలాగే శ్రీకాకుళం, పాడేరు, విశాఖ నార్త్, కాకినాడ సిటీ, కైకలూరు, విజయవాడ వెస్ట్, బద్వేలు, జమ్మలమడుగు, ఆదోని, ధర్మవరం అసెంబ్లీ సెగ్మెంట్లల్లో బీజేపీ అభ్యర్థులు రంగంలోకి దిగుతారని చెప్పుకుంటున్నారు. అంత వరకు ఓకే అనుకున్నా? అక్కడ అభ్యర్థులు ఎవరన్నదే ఇప్పుడు అసలు సమస్యగా మారిందన్న గుసగుసలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పార్లమెంట్ స్థానాలు కాకుండా.. రాజంపేట, హిందూపురం వంటి సీట్లను బీజేపీ కోరుకుంటున్నట్టు సమాచారం. ఆ రెండు స్థానాలు తమ పార్టీకి దక్కితే.. ప్రచారంలో ఉన్న రెండిటిని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారట కాషాయ నేతలు. అలాగే నరసాపురానికి బదులు ఏలూరు టిక్కెట్ కోరుకుంటున్నారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గానికి కొత్తపల్లి గీత, విజయనగరానికి మాధవ్ లేదా కాశీరాజు, అనకాపల్లికి సీఎం రమేష్, రాజమండ్రికి పురందేశ్వరి లేదా సోము వీర్రాజు, తిరుపతి అభ్యర్థిగా సత్యప్రభ పేర్లు వినిపిస్తున్నాయి. ఒకవేళ సీట్ల సర్దుబాట్లు కొలిక్కి వచ్చి.. బీజేపీ కోరుకున్నట్టు రాజంపేట, హిందూపురం టిక్కెట్లు దక్కితే.. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, సత్యకుమార్ లేదా పరిపూర్ణానంద స్వామి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కానీ రాయలసీమలో తిరుపతి మినహా మిగిలిన చోట్ల బీజేపీకి పార్లమెంట్ సీట్లు ఇవ్వడానికి టీడీపీ సుముఖంగా లేనట్టు సమాచారం. రాజంపేట, హిందూపురం వంటి సెగ్మెంట్లల్లో ముస్లిం ఓటర్లు గణనీయంగా ఉన్నారు.

# కోటీశ్వరుల అడ్డ... విజయనగరం అడ్డ

విజయనగరం, మార్చి 23 ,విజయనగరం జిల్లా..ఈ పేరు చెబితేనే రాజులు, రాజ్యాలు గుర్తుకొస్తాయి. ఒకవైపు గజపతిరాజులు మరోవైపు బొబ్బిలి రాజుల ఏలుబడిలో లక్షలాది ఎకరాలు మాన్యం, కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు కళ్లముందు కదలాడతాయి. మరి రాజులే నేటి రాజకీయపార్టీ అభ్యర్థులుగా మరితే వారి ఆస్తులకు విలువ కట్టగలమా..? వారే గాక దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న నేతల ఆస్తుల విలువ ఎంత ఉందో ఒకసారి చూద్దాంవిజయనగరం) జిల్లాలో గజపతిరాజుల ఆస్తులు లెక్కించాలంటే ఎకరాల్లో కాదు...జిల్లాల వారీగా లెక్కించాలి. ఎందుకంటే జిల్లాలో ఉన్న లక్షలాది ఎకరాలు ఒకప్పుడు వారి ఏలుబడిలోనే ఉండేది. కళాశాలలు, ఆస్పత్రులు, బడులు, గుడులు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు ఒకటేమిటి జిల్లాలో ఉన్న ప్రతి ప్రజాసేవా కేంద్రాలకు వారు భూరివిరాళం ఇచ్చిన భూములే. అలాంటి గజపతిరాజుల వారసురాలుగా తెలుగుదేశం తరపున బరిలో దిగిన అధితి విజయలక్ష్మీ గజపతిరాజు ఆస్తుల విలువ ప్రస్తుతానికి 19 కోట్ల రూపాయలుగా ఉండగా... అప్పులు మాత్రం ఏమీలేవు. ఆమె పేరిట వివిధ బ్యాంకుల్లో పదికోట్ల రూపాయలకుపైగా డిపాజిట్లు ఉన్నాయి. ఒక కోటీ పది లక్షల విలువైన వజ్రాభరణాలు ఉన్నాయి.మొత్తంగా చరాస్తుల విలువ 11 కోట్ల 35 లక్షలు ఉండగా... భూములు, ప్లాట్లు, ఇల్లు ఇతరత్ర స్థిరాస్తులు మరో 8 కోట్ల వరకు ఉన్నట్లు గత ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో తెలిపారు.ప్పుడు వాటి విలువ మరికొంచెం పెరిగి ఉండొచ్చు. గజపతిరాజులపై పోటీకి నిలిచిన సిట్టింగ్ ఎమ్మెల్యే కొలగట్ల వీరభద్రస్వామి సైతం ఏం సామాన్యుడు కాదు...ఆయన కూడా అదితి గజపతిరాజుకు సమానంగా ఆస్తి కలిగిన వాడే. గత ఎన్నికల్లో ఆయన ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయన మొత్తం ఆస్తుల విలువ 13.71 కోట్లు కాగా....అప్పు 3కోట్ల 85 లక్షల వరకు ఉంది. వివిధ బ్యాంకుల్లో డిపాజిట్లు, బంగారం అన్నీ కలిపి 2 కోట్ల రూపాయల వరకు ఉండగా...భారీగా వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. అదేస్థాయిలో ప్లాట్లు, కమర్షియల్ బిల్డిండులు, ఇల్లు కలిపి ఆయన ఆస్తుల విలువ 12 కోట్ల 15 లక్షల వరరకు ఉంది.మంత్రి బొత్స సత్యనారాయణఆస్తులు ఎనిమిదిన్నర కోట్లు ఉండగా...అప్పులు కోటిన్నర వరకు ఉన్నాయి. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న బొత్స...పలుమార్లు మంత్రిగా పనిచేశారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు, బంగారం, కార్లు, విలువ మొత్తం కలిపి 3కోట్ల 60 లక్షల వరకు ఉంది. వ్యవసాయ భూమితోపాటు విజయనగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్దఎత్తున ప్లాట్లు కొనుగోలు చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో మార్కెట్ విలువ తెలిపారు కానీ...ఇప్పుడు అక్కడ వాస్తవ విలువ చాలా ఎక్కువే ఉండి ఉంటుంది. అలాగే కమర్షియల్ బిల్డింగ్‌లు, ఇల్లు కలిపి మొత్తం విలువ 4 కోట్ల 60 లక్షల రూపాయల వరకు ఉంటుందని అఫిడవిట్‌లో చూపారు. మొత్తంగా మంత్రి బొత్ససత్యనారాయణ ఆస్తులు విలువ 8.5 కోట్లు ఉన్నాయి. ఆయన, కుటుంబ సభ్యుల పేరిట వివిధ కంపెనీల పేరిట తీసుకున్న అప్పు కోటీ 45 లక్షల వరకు ఉంటుందని లెక్కల్లో చూపారు.బొత్స అప్పలనర్సయ్య విషయానికి వస్తే 5 కోట్ల 28 లక్షల విలువైన ఆస్తులు, 23 లక్షల అప్పులు ఉన్నాయి.డిపాజిట్లు, బంగారం, వాహనాల విలువ మొత్తం కలిపి కోటీ 80 లక్షల వరకు ఉండగా...వ్యవసాయ భూములు, ఇల్లు, ప్లాట్లు, కలిపి మరో మూడున్నర కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. వివిధ బ్యాంకుల్లో తీసుకున్న 23లక్షల వరకు ఉంది. విజయనగరం ఎంపీగా పోటీచేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు 2 కోట్ల 10 లక్షల విలువైన ఆస్తులు ఉండగా.....అప్పులు కోటీ 11 లక్షల వరకు ఉన్నాయి.

# ప్రజల్లోకి.... 3 పార్టీల అగ్రనేతలు

విజయవాడ, మార్చి 23 ఎన్నికల యాత్రలకు అధినేతలు రెడీ అవుతున్నారు. ఒకవైపు సీఎం జగన్.. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్?. ముగ్గురూ ఒకేసారి ప్రజల మధ్యకు వచ్చేందుకు సిద్ధం అంటున్నారు. హేమాహేమీ లీడర్లు ముగ్గురూ ఒకేసారి ఎన్నికల ప్రచార రంగంలోకి అడుగుపెడుతున్నారు. దీంతో వచ్చే 15-20 రోజులు రాష్ట్రంలో ప్రచార పండగే.. కార్యకర్తల కోలాహలమే కనిపించనుంది. ముగ్గురు అగ్రనేతలు ఒకేసారి ప్రజల మధ్యకు వస్తుండటంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే 175 నియోజకవర్గాలకు వైసీపీ అభ్యర్థులను ప్రకటించగా, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూడా దాదాపు 135 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. కూటమిలో బీజేపీ మాత్రమే ఇంకా అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టగా, టీడీపీ 16 నియోజకవర్గాలకు, జనసేన 14 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది. ఒకవైపు టికెట్ ఖరారైన అభ్యర్థులు ప్రచార పర్వంలో బిజీబిజీగా ఉండగా, అధినేతలు జనం మధ్యకు వచ్చి ప్రచార ఉధృతిని మరింత పెంచనున్నారు.ఎన్నికల పండగలో ప్రచార కోలాహలానికి తెరలేవనుంది. వచ్చే నెల 19న నోటిఫికేషన్ విడుదల కానుండగా, ఈ లోగా ఓ విడత రాష్ట్రాన్ని చుట్టేసే కార్యక్రమాన్ని తలపెడుతున్నారు ప్రధాన పార్టీల అధినేతలు. సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ ముగ్గురూ మూడు వైపుల నుంచి ప్రచార రంగంలోకి దిగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కనుంది.జగన్ కన్నా ఒక్క రోజు ముందుగానే బరిలోకి చంద్రబాబు..ఎన్నికలకు రెండు నెలల సమయం దొరకడంతో ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాయి పార్టీలు. అనుకోని వరంలా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు.. ప్రతిక్షణం విలువైనదిగా భావిస్తున్న పార్టీలు పక్కా వ్యూహాన్ని రూపొందిస్తున్నాయి. ఇప్పటికే మూడు పార్టీలూ ఒక దఫా ప్రచారాన్ని ముగించాయి. అయితే షెడ్యూల్ విడుదల తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న నేతలు.. నోటిఫికేషన్ వచ్చేలోగా మరోసారి రాష్ట్రాన్ని చుట్టేసేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగా సీఎం జగన్ ఈ నెల 27 నుంచి బస్సు యాత్రకు సిద్ధమవుతుండగా, దీనికి ఒక్కరోజు ముందు అంటే ఈ నెల 26 నుంచే ప్రచార రంగంలోకి దిగుతున్నారు చంద్రబాబు. మరోవైపు జనసేనాని పవన్ కూడా 27 నుంచి మలివిడత వారాహియాత్రకు రెడీ అవుతున్నారు.ఎన్నికలకు రెండు నెలల సమయం దొరకడంతో ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకునేలా వ్యూహం రచిస్తోంది అధికార వైసీపీ. ఇప్పటికే రాష్ట్రంలోని నాలుగు మూలల్లో సిద్ధం పేరిట భారీ బహిరంగ సభలు నిర్వహించి.. మంచి ఊపుమీదున్న వైసీపీ.. క్యాడర్‌ను మరింత యాక్టివ్ చేసేందుకు బస్సు యాత్ర చేయాలని డిసైడ్ అయ్యారు సీఎం జగన్. సెంటిమెంట్ ప్రకారం ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభించాలని ఇప్పటికే నిర్ణయించారు.వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ ఏ కార్యక్రమం చేసినా, ఇడుపులపాయ నుంచే ప్రారంభించడం ఆనవాయితీ. ఈసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తూ.. 27న బస్సుయాత్ర ప్రారంభిస్తున్నారు. తొలిరోజు ప్రొద్దుటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ తర్వాత రాయలసీల జిల్లాల్లోని నంద్యాల, ఎమ్మిగనూరులో వరుసగా 28, 29వ తేదీల్లో జరిగే సభల్లో ప్రసంగించనున్నారు సీఎం జగన్. 27 నుంచి బస్సు యాత్ర చేసే సీఎం రోజూ ఒక చోట భారీ బహిరంగ సభలో మాట్లాడేలా ప్లాన్ చేస్తున్నారు.సీఎం జగన్.. బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అవగా, ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా అదే సమయంలో ప్రజల మధ్యకు రావాలని నిర్ణయించారు. ఇప్పటికే రా కదలిరా పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు చంద్రబాబు. మరోవైపు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా నిజం గెలవాలన్న పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇక యువనేత లోకేశ్ శంఖారావం పేరుతో కార్యకర్తలతో భేటీ అవుతున్నారు. ఇప్పుడు ఈ కార్యక్రమాలకు కొనసాగింపుగా చంద్రబాబు.. ప్రజాగళం పేరుతో రోడ్‌షోలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్న చంద్రబాబు.. ఆ మరునాడు నుంచి అంటే ఈ నెల 26 నుంచి రోడ్‌షోలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.వచ్చే నెల 19న షెడ్యూల్ విడుదలయ్యేలోగా.. రోజుకో పార్లమెంట్ నియోజకవర్గం చొప్పున పర్యటించేలా ప్లాన్ చేస్తున్నారు చంద్రబాబు. ఒక పార్లమెంట్ పరిధిలో రెండు నియోజకవర్గాల్లో రోడ్‌షో నిర్వహించి, ఓ నియోజకవర్గంలో కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నారు చంద్రబాబు. ఇదే సమయంలో సినీ నటుడు, టీడీపీ కీలక నేత బాలకృష్ణ సైతం ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పర్యటించేలా ప్లాన్ చేస్తున్నారు.ఇలా సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు ఒకేసారి రాయలసీమ జిల్లాలకు సిద్ధమవుతుండగా, మరో కీలక నేత, జనసేనాని పవన్‌కల్యాణ్ కూడా వారాహియాత్రకు రెడీ అవుతున్నారు. సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభించే 27నే పవన్ కూడా వారాహియాత్ర మొదలు పెడుతున్నారు. పవన్ పోటీ చేసే పిఠాపురం నుంచి వారాహి యాత్ర ప్రారంభమవనుండగా, మొత్తం 20 రోజుల పాటు 21 నియోజకవర్గాల్లో పర్యటించేలా వారాహి యాత్రకు డిజైన్ చేస్తున్నారు.





# బీజేపీ నేతకు టీడీపీ టిక్కెట్

గుంటూరు, మార్చి 23తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎంపీల జాబితాలో బాపట్ల నుంచి అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఉన్నారు. మామూలుగా బాపట్ల నుంచి ఉండవల్లి శ్రీదేవి పేరు ఎక్కువగా వినిపించింది. తర్వాత టీడీపీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎంఎస్ రాజు పేరు వినిపించింది. కానీ హఠాత్తుగా కృష్ణప్రసాద్ పేరు ఖరారు అయింది.పోలీస్ అధికారిగా రిటైర్ అయిన తర్వాత బీజేపీలో చేరారు కృష్ణ ప్రసాద్. బీజేపీ తరపున వరంగల్ టిక్కెట్ ఆశించారు. కొంత కాలంగా వరంగల్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెన్నేటి కృష్ణప్రసాద్ వరంగల్ టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. ప్రధాని మోదీ పర్యటనల్లో కూడా ఆయనకు స్వాగతం పలికారు. కానీ వరంగల్ బీజేపీ టిక్కెట్ బీఆర్ఎస్ నుంచి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు కేటాయించనున్నారు. దీంతో కృష్ణప్రసాద్ కు ఎక్కడా అవకాశం దక్కదనుకున్నారు. కానీ ఆయనకు చంద్రబాబు చాన్స్ ఇచ్చారు. విజయవాడ పోలీస్ కమిషనర్‌గా, వరంగల్, విశాఖ రేంజ్‌లలో డిఐజిగా పనిచేశారు. నెల్లూరు, విశాఖపట్నం, మెదక్, గుంటూరు ఎస్పీలుగా గతంలో పనిచేశారు. ఉమ్మడి గుంటూరులో భాగమైన బాపట్లలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి గతంలో ఎస్పీగా పనిచేసిన అనుభవం పనికొస్తుందనే ఉద్దేశంతో కృష్ణ ప్రసాద్ అభ్యర్థిత్వానికి టీడీపీ మొగ్గు చూపినట్లుగా చెబుతున్నారు. తెలంగాణలో టిక్కెట్ ఇవ్వనందున.. ఏపీలో టీడీపీ తరపున చాన్స్ ఇవ్వాలని బీజేపీ పెద్దలు అడిగారన్న ప్రచారం జరుగుతోంది. ఎంతో ఒత్తిడి వస్తే తప్ప చంద్రబాబు ఇలా టిక్కెట్ ఇవ్వరని.. ఎవరు ఒత్తిడి చేసి ఉంటారన్న చర్చ టీడీపీ వర్గాల్లో సాగుతోంది. 1960లో హైదరాబాద్ జన్మించిన తెన్నేటి కృష్ణప్రసాద్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పనిచేశారు. తండ్రి సుబ్బయ్య ఐటీఐ ప్రిన్సిపల్‌గా తల్లి విజయలక్ష్మి స్కూల్ టీచర్‌గా పనిచేశారు. 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన కృష్ణ ప్రసాద్ పోలీస్ శాఖలో 34ఏళ్లు పనిచేశారు. ఎన్ఐటి వరంగల్ నుంచి బిటెక్ పూర్తి చేసిన కృష్ణప్రసాద్ ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబిఏ పూర్తి చేశారు. మావోయిస్టుల్ని జనజీవన స్రవంతిలో కలకపడంలో కీలక పాత్ర పోషించారు. సంజీవని ఆపరేషన్‌తో మావోయిస్టులను ప్రజా జీవితంలో తీసుకురావడానికి ప్రయత్నించారు. సరెండర్ స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందారు. ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా మావోయిస్టులను ప్రజాజీవితంలో కలిసేలా ప్రోత్సహించే వారు. 450మందికి పైగా మావోయిస్టుల్ని తిరిగి జనజీవితంలోకి తీసుకొచ్చిన రికార్డు ఉంది.డిసెంబర్ 2009లో ఐజీ పోలీస్ సర్వీసెస్ హోదాలో ఉమ్మడి ఏపీలో 1865 పోలీస్ స్టేషన్లను కంప్యూటర్లతో అనుసంధానించారు. నాలుగు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు. రెండు రేంజ్లలో డిఐజిగా విధులు నిర్వర్తించారుమరోవైపు బాపట్ల నియోజక వర్గంలో వైఎస్సార్సీపీ తరపున సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్ పేరునును ఖరారు చేశారు. ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గమైన బాపట్లలో 2014లో టీడీపీ అభ్యర్థి మాల్యాద్రి శ్రీరామ్ గెలిచారు. 2019లో వైసీపీ అభ్యర్థి సురేష్ చేతిలో ఓటమి పాలయ్యారు. టీడీపీకి బలమైన క్యాడర్ ఉన్న బాపట్లలో 2014లో వైసీపీ అభ్యర్థి అమృతపాణిని మాల్యాద్రి శ్రీరామ్ 32వేల ఓట్లతో ఓడించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి 16వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు.

# పాపం ఉమా...

విజయవాడ, మార్చి 23 ,మాజీ మంత్రి, సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావుకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అధిష్టానం. మైలవరం సీటు ఉమ ప్రత్యర్థిగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే.. ఈ మధ్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరిన వసంత కృష్ణ ప్రసాద్ కు కేటాయించింది. ఈ కారణంగా దేవినేని ఉమకు సీటు లేనట్లేనని స్పష్టమయింది. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన దేవినేని ఉమ.. నాలుగు సార్లు గెలిచి మంత్రిగా పనిచేశారు.. కానీ, గత ఎన్నికల్లో వసంత కృష్ణప్రసాద్ చేతిలో ఓటమి పాలయ్యారు.వసంత కృష్ణప్రసాద్ టీడీపీ గూటికి చేరడం.. ఈ సారి టికెట్ ఆయనకే దక్కుతుందనే ప్రచారం సాగుతోన్న తరుణంలో.. మైలవరం కాకపోయినా.. భావించింది. కానీ, నాకు సీటు ఇవ్వా?ల్సిందే.. లేదంటే.. చంద్రబాబు ఫొటో పెట్టుకుని ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానంటూ భీష్మించుకు కూర్చున్నారు మాజీ మంత్రి బోడే ప్రసాద్.. దీంతో.. చివరకు పెనమలూరు టికెట్‌ను బోడే ప్రసాద్‌కే కట్టబెట్టింది టీడీపీ అధిష్టానం.. ఇక, మైలవరం చేజారిపోవడమే కాదు.. ఆశించిన పెనమలూరు టికెట్ కూడా దేనినేని ఉమామహేశ్వరరావుకు రాకుండా పోయింది. తాజా జాబితాలో మైలవరం నుంచి వసంత కృష్ణ ప్రసాద్ కు చోటు లభించింది. 11 శాసనసభ స్థానాలతో పాటు 13 ఎంపీ అభ్యర్థులను టీడీపీ ప్రకటించింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నుంచి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ టికెట్ దక్కించుకున్నారు. ఇటీవలే ఆయన వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఇక టీడీపీ మైలవరం టికెట్ దక్కించుకున్నసందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి కి ధన్యవాదాలు తెలిపారు. "నాపై నమ్మకం ఉంచి మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ సీటు కేటాయించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు. మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగిరెలా నియోజకవర్గంలోని ప్రతిఒక్క నాయకుడిని, కార్యకర్తలను సమన్వయపరుస్తూ నా ప్రయాణం కొనసాగిస్తా" అని వసంత కృష్ణ ప్రసాద్ ట్విటర్ వేదికగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. వసంత టీడీపీలో చేరే సమయంలో కూడా మైలవరం టికెట్ ఎవరికి కేటాయించినా తాను సహకరిస్తానన్నారు. కానీ అనూహ్యంగా మైలవరం టికెట్ వసంతకే దక్కింది. వసంతకు టికెట్ కేటాయించడంపై మైలవరంలో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నాయి. వసంత పేరు ప్రకటించడంతో మైలవరం ప్రధాన రహదారి పై, పార్టీ కార్యాలయం వద్ద నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.



## పౌర్ణమి సందర్భంగా శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో సత్య నారాయణ స్వామి వ్రతం..



విభారె న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి మార్చి 23.25-03 -2024 సోమవారం పౌర్ణమి సందర్బంగా శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవాలయం లో శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం జరుగుతుంది.. సోమవారం, పౌర్ణమి తో ఉన్నందున అత్యంత శుభదినం.. కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు..గమనిక :- వ్రతం ప్రధానంగా చేయదలచిన భక్తులు దయచేసి ఉదయం 9:30 గంటలకు దేవాలయం లో సిద్ధం గా ఉండగలరు..వ్రతం ప్రధానంగా -750/-వ్రత సంకల్పం -116/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## వైసీపీని మళ్లీ ఆదరించండి: బుట్టా రేణుకా...



విభారె న్యూస్ మార్చి 23 ఎమ్మిగనూరు..ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించిన వైసీపీని మళ్ళీ ఆదరించాలని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకా కోరారు. శనివారం ఉదయం ఆమె పట్టణంలోని గీతానగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీడీపీ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని, జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం కొనసాగుతుందన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు.

## ప్రభుత్వానిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్లను పుస్తకాల విక్రమనను అరికట్టాలి...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 23 డోన్ లోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యానంస్థల్లో జరుగుతున్నటువంటి ముందస్తు అడ్మిషన్లను మరియు పుస్తకాల విక్రమణాలను అరికట్టాలని, అటువంటి విద్యాసంస్థలపై తక్షణమే విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ మరియు డోన్ నియోజకవర్గం నాయకులు మధు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్నటువంటి దోపిడీని అరికట్టాలని ఎన్నోమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, ఇప్పటివరకు దోపిడీకి పాల్పడుతున్నటువంటి విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఈరోజుటికి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు దోచుకుంటూ విద్యార్థులకు నాణ్యతలేని విద్య అందిస్తూ ఉన్నారని , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు నడుచుకోవడం ప్రభుత్వ అధికారులైనటువంటి డి ఈ ఓ డిప్యూటీ డిఇఓ మరియు ఎంఈఓ వారి వైఫల్యమే దీనికి కారణమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను ఆపాలని లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జగన్ ,హర్ష, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టో లో చేర్చండి..

**రాజకీయ పార్టీలు కు ఏపీయుడబ్లూజే విజ్ఞప్తి..**



వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం...

ఎమ్మిగనూరు మార్చి 23 విభారె న్యూస్..జర్నలిస్టుల సమస్యలను రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టో లో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్లూజే) ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బీ శ్రీనివాస నాయుడు, ప్రధాన కార్యదర్శి చిన్నాకుల నాగరాజు కోరారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల కోరికల దినోత్సవం ను పురస్కరించుకొని ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీ శ్రీనివాస నాయుడు,చిన్నాకుల నాగరాజు, జీబీ పరమేష్ మాట్లాడుతూ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి జర్నలిస్టుల మీడియా భద్రకు జాతీయ స్థాయి లో ప్రత్యేక చట్టం చేయాలి.వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించి దాడులను అరికట్టాలి. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ సమస్యలు ను వైసిపి మేనిఫెస్టో లో చేర్చే విధంగా చూడాలని బుట్టా రేణుక ను కోరారు. ఇందుకు బుట్టా రేణుక సానుకూలంగా స్పందించారు. మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతుల్ తో పాటు ఏపీయూడబ్లూజే నాయకులు నూర్ అహమ్మద్, వీ రామకృష్ణ, ఎం ఈరన్న, బాబురాజు, శివ,అశోక్, ఆవుల శ్రీనివాసులు, సీ నాగరాజు, తిరుమల వెంకటేష్, బాలాజి కుమార్, బెస్త రవి, ఎల్లయ్య ఆచారి, వీరయ్య,గాజుల వెంకటేష్, అబ్దుల్లా, సీ ఈరన్న, ఎం రాజు, డాన్స్ రవి, బనవాసీ ఈరన్న, రాజు, నాగభూషణం, హరి,సునీల్ కుమార్, రహిమాన్,రంగన్న పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజ్ గురుదేవ్ జీవితాలు నేటి యువతకు ఆదర్శం...

**- దేశాన్ని లౌకిక రాజ్యాంగంగా కాపాడుకుందాం...**
**- 93 వ వర్ధంతి వేడుకలు..**



విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న దృశ్యం...

ఎమ్మిగనూరు మార్చి 23 విభారె న్యూస్..భగత్ సింగ్ ,రాజ్ గురుదేవ్, సుఖ్ దేవ్ జీవితాలు నేటి యువతీ యువకులకు ఆదర్శమని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ సిఐటియు పట్టణ కార్యదర్శి రాముడు, ఏపీ రైతు సంఘం పట్టణ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్, ఆటో కార్మిక సంఘం నాయకులు రాజు, కెవిపిఎస్ నాయకులు రాజు, చేనేత సంఘం నాయకులు కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో స్థానిక సుందరయ్య కార్యాలయంలో విద్యార్థి యువజన కార్మిక రైతు సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్గుర్ సుఖదేవ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1907వ సంవత్సరం లయల్పూర్ జిల్లాలో భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటినుండే గద్దర్ వీరులు, స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజుల నుండే స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. వారి స్వార్థం కోసం కాకుండా ఈ దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరులు అని కొనిఆడారు. ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మతం మధ్య చిచ్చు పెట్టి పబ్బం కడుపుకోవాలని చూస్తే భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అల్లూరి చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వాళ్లు కుల మతాలకతీతంగా భారతీయులందరినీ ఏకం చేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. 1931 మార్చ్ 23న నవ్వుతూ వురి కంభం ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల యొక్క స్ఫూర్తితో తండోపతండాలుగా యువకులు స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం వల్లే స్వతంత్రం సిద్ధించిందని తెలిపారు. నేడు సరిగ్గా సామ్రాజ వాద శక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నాయని అన్నారు. ప్రజలు మతో మత్తులో , దేవుడు పేరుతో పోరాటంలోకి రాకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. నేడు దేశ సంపదనంతా బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచి పోషించారని ఆరోపించారు. ప్రజల పైన ధరల బారం, అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. కాబట్టి భారతదేశం నుండి మతోన్మాదులను తరిమి కొట్టాలని లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష శక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాజు, ఆమోసు, రామంజి, నరసన్న, శివ, కైఫ్, నవాజ్, కార్యకర్తలు పెద్ద ఎత్తునభగత్ సింగ్‌రాజ్‌గురుసుఖదేవులకు నివాళిఅర్పించారు.

# మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి



ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి, పరిశీలకులు మల్కి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, పాల్గొన్నారు. "మేమంతా సిద్ధం" ఈనెల 28వ తేదీ నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న నేపథ్యంలో "మేమంతా సిద్ధం" బస్సు యాత్ర సభను విజయవంతం చేయాలని కోరారు. నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీ నంద్యాలలో సాయంత్రం 4 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశం అనంతరం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు నిర్వహించనున్న సభా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ చైర్మన్ కల్లూరి రామలింగారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, అడ్వకేట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 23-ఈనెల 28వ తేదీన నంద్యాలలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి కాన్ఫరెన్స్ హాల్లో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో వైఎస్ఆర్సిపి నంద్యాల అధ్యక్షుడు ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి

# జర్నలిస్టుల కోర్కెలదినం

**ఏపీయుడబ్లుజే ఆధ్వర్యంలో మంత్రి బుగ్గనకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 23- భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ మార్చి 23న జర్నలిస్టుల కోర్కెలదినం సందర్భంగా నంద్యాలఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె జిల్లా అధ్యక్షుడు మధుబాబు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలం బాబు ఏపీడబ్ల్యు జిల్లా కార్యదర్శి హుస్మాన్ భాష, గౌరవాధ్యక్షులు కనకరాజులు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ మార్చ్ 23 వ తేదీన దేశవ్యాప్తంగా జరప తలపెట్టిన జర్నలిస్టుల కోర్కెలదినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పిలుపు మేరకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. దేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ , డిజిటల్ మీడియా అపారంగా విస్తరించడంతో మీడియా స్వరూప స్వభావాలలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి "మీడియా కమిషన్" ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బందిపై, మీడియా సంస్థలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో మీడియా భద్రత కోసం వెంటనే ఒక ప్రత్యేకచట్టం చేయాలని, 2007 లో ఏర్పాటైన మజీథియా వేతన సంఘం తర్వాత గత పదిహేనేళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలలో సవరణ జరగనందున వెంటనే కొత్త వేజ్ బోర్డును నియమించాలని కోరడం జరిగిందన్నారు.

## పరీక్ష కేంద్రాల తనిఖీ

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 23- : నంద్యాల జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం రాష్ట్ర అబ్జర్వర్ ఆర్ ఎస్ గంగ భవాని నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరిక్షా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. నంద్యాల జిల్లా యందు పదో తరగతి పరీక్షలకు 134 పరిక్షా కేంద్రాల లో 27748 విద్యార్థులకు గాను 25692 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 2056 విద్యార్థులు గైర్హాజరు అయినట్టు డీఈవో సుధాకరరెడ్డి తెలిపారు.

## మహానంది క్షేత్రంలో ఘనంగా 16 రోజుల పండుగ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 23- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తొలిరోజు పుట్టమన్ను తెచ్చి క్షీరంలో తడిపిన ధాన్యములతో అంకురార్పణ చేసిన పిదప 16 రోజుల పాటు నిత్యపూజల అనంతరం శనివారం బాగా వచ్చిన మొలకలను శ్రీ కామేశ్వరి మహానందీశ్వరుల కళ్యాణ దీక్షా విరమణ సందర్భంగా ఉద్వాసన చేసి రుద్ర గుండంలో సశాస్త్రీయంగా విసర్జించడమైనది. తదుపరి రథాంగ దేవతలను పూజించి వారి వారి స్వస్థానములకు పంపి రథాన్ని మండపంలో నిక్షిప్తం చేయడమైనది.ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నందికోల సేవకులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు సహకరించాలి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 23 ఆదివారం డోన్ పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీ, షాది ఖానా, కోర్టు మరియు పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కాప్రాంతాలలో కరెంటు ఉండదని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190